# Government Degree College

Paderu, Visakhapatnam -District,AP.

Affliated to Andhra University

(Upgraded to Model Degree College under RUSA 2.0

Est:1985 NAAC “ C ”Grade phone no: 08935 250013 Email.ID :Paderu.jkc@gmail.com.


## DEPARTMENT
## OF
## TELUGU

## Course outcomes

## &

## Programme outcomes

# Government Degree College

Paderu, Visakhapatnam -District,AP.

Affliated to Andhra University

(Upgraded to Model Degree College under RUSA 2.0

Est:1985 NAAC " C "Grade phone no: 08935 250013 Email.ID :Paderu.jkc@gmail.com.


## Department of Telugu Special Telugu Course outcomes

**Semester II special Telugu**

సెమిస్టర్ - II

**3. ప్రాచీన కవితా పరిచయం**

**అభ్యసన లక్ష్యాలు**

1. ప్రాచీన తెలుగు కవితా సౌందర్యాన్ని, విశిష్టతను గుర్తించడం, భక్తి కవిత్వ విశిష్టతను, భక్తితత్వాన్ని అర్థం చేసుకునేలా చేయడం, మార్గకవితకు వ్యతిరేకంగా తలెత్తిన దేశికవిత్వోద్యమాన్ని అవగాహన చేయించడం, శివకవుల కాలంనాటి మత, ధార్మిక పరిస్థితులను, భాషావిశేషాలను గ్రహింపజేయడం

2. తెలుగుజాతి సంప్రదాయాలను గ్రహిస్తూ, తెలుగువారి సంస్కృతిలో ఒక భాగమైన పద్యకవిత్వం వికాసం చెందిన విధానాన్ని, మహాభారత రచనా విశిష్టతను గ్రహిస్తూ అందులోని కావ్యశిల్పాన్ని తెలుసుకునేలా చేయడం

3. పురాణ వైశిష్ట్యాన్ని గమనించడంతోపాటు భాగవత రచనా విధానాన్ని, పోతన కవిత్వ లక్షణాలను, శబ్దాలంకారాల విశిష్టతను తెలియజేయడం

4. కావ్యం ప్రబంధ ప్రక్రియలోకి పరిణమించిన వైనాన్ని, ప్రబంధయుగ విశిష్టతను అర్థం చేసుకోవడం, కావ్యవస్తువులో కాలానుగుణంగా వచ్చిన మార్పులు, కావ్య చామత్కారాలు పరిచయం చేయడం

5. కావ్య రచనా శైలిని అర్థం చేసుకోవడం, రామాయణ కావ్య విశేషాలను పరిచయం చేయడం

**Progremmee outputs**

**<u>అభ్యసన ఫలితాలు</u>**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. మార్గకవితకు వ్యతిరేకంగా తలెత్తిన దేశికవిత్వోద్యమాన్ని అవగాహన చేసుకుంటారు. శివకవుల కాలంనాటి మత, ధార్మిక పరిస్థితులను, భాషావిశేషాలను గ్రహిస్తారు.

2. తిక్కన మహాభారత రచనా విశిష్టతను గ్రహిస్తూ, అందులోని కావ్యశిల్పం ద్వారా రసానుభూతిని పొందగలరు. ఉపాఖ్యానాలలోని సందేశాన్ని గ్రహించగలరు.

3. పోతన భాగవత విశిష్టతను, భక్తితత్వాన్ని అర్థం చేసుకోగలరు.

4. కావ్యం ప్రబంధ ప్రక్రియలోకి పరిణమించిన వైనాన్ని తెలుసుకుంటారు. ప్రబంధయుగ విశిష్టతను, అల్లసాని కవితలోని జిగిబిగిని ఆస్వాదించగలరు. కావ్యవస్తువులో కాలానుగుణంగా వచ్చిన మార్పులు గ్రహించగలరు.

5. ప్రాచీన తెలుగు కవితా సౌందర్యాన్ని, విశిష్టతను గుర్తిస్తారు. తెలుగుజాతి సంప్రదాయాలను గ్రహిస్తూ, తెలుగువారి సంస్కృతిలో ఒక భాగమైన తెలుగు పద్యకవిత్వం వికాసం చెందిన విధానాన్ని, మొల్ల కవితా శైలిని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకోగలరు.

# Paper II Programmee outcomes

### 4. ఆధునిక కవితా పరిచయం

**అభ్యసన లక్ష్యాలు**

1. వర్తమాన తెలుగు జీవనంలో ఒక భాగమైన ఆధునిక తెలుగుకవిత్వం తీరు తెన్నులను, సౌందర్యాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకోవడం, దేశభక్తి, సామాజిక అసమానతల నివారణ, మానవతావాదం మొదలైన భావాలను పెంపొందింపజేయడం

2. సున్నితమైన భాషను ఉపయోగిస్తూ, ఉత్తమభావాలను ప్రకటించే సామర్థ్యాన్ని అందుకునేలా చేయడం, సమాజంలోని అసమానతలను కవిత్వం ద్వారా ఖండింపజేయడం, విభిన్న కవితా వస్తువులతో కవిత్వాన్ని రాయించడం

3. వ్యవహారికభాషలో సామాజిక చైతన్యాన్ని ప్రోత్సహించే కవిత్వం రాయడానికి ప్రేరణ పొందడం, ఆధునికకాలంలో కవితల్లోను, వస్తువులోను, భావంలోను వచ్చిన మార్పులను గ్రహింప జేయడం

4. దీర్ఘ కావ్య ప్రక్రియను, రచనా విధానాన్ని అర్థం చేసుకోవడం, శిల్పంలో స్వేచ్ఛను, భావప్రకటనలో వచ్చిన మార్పులను, సమాజానికి భాష దగ్గర కావడాన్ని అవగాహన కలిగించడం

5. కవిత్వ రచనా విధానంలో అలంకారం, ప్రతీక, భావ చిత్రం ఉపయోగించేలా చేయడం, కవిత్వంలో ఉన్న వివిధ రకాల వాదాలను, భావ వ్యక్తీకరణను పరిచయం చేయడం

# Progremmee outputs

**అభ్యసన ఫలితాలు**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. వర్తమాన తెలుగు జీవనంలో ఒక భాగమైన ఆధునిక తెలుగు కవిత్వం తీరు తెన్నులను, సౌందర్యాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకుంటారు.  దేశభక్తి, సామాజిక అసమానతల నివారణ, మానవతావాదం మొదలైన భావాలు పెంపొందుతాయి.

2. సున్నితమైన భాషను ఉపయోగిస్తూ, ఉత్తమభావాలను ప్రకటించే సామర్థ్యాన్ని అందుకుంటారు. సమాజంలోని అసమానతలను కవిత్వం ద్వారా ఖండించడం, విభిన్న కవితా వస్తువులతో కవిత్వాన్ని రాయడం నేర్చు కుంటారు.

3. వ్యవహారికభాషలో సామాజిక చైతన్యాన్ని ప్రోత్సహించే కవిత్వం రాయడానికి ప్రేరణ పొందుతారు. ఆధునికకాలంలో కవితల్లోను, వస్తువులోను, భావంలోను వచ్చిన మార్పులను గ్రహించడం వల్ల కవిత్వ రచనా విధానం తెలుస్తుంది.

4. దీర్ఘ కావ్య ప్రక్రియను, రచనా విధానాన్ని అర్థం చేసుకుంటారు. శిల్పంలో స్వేచ్ఛను, భావప్రకటనలో వచ్చిన మార్పులను, సమాజానికి కావ్యభాష దగ్గర కావడాన్ని అవగాహన చేసుకుంటారు.

5. కవిత్వ రచనా విధానంలో అలంకారం, ప్రతీక, భావ చిత్రం ఉపయోగాన్ని తెలుసుకుంటారు.

కవిత్వంలో ఉన్న వివిధ రకాల వాదాలను, భావ వ్యక్తీకరణను గ్రహిస్తారు.

## Special Telugu Semester III

## Course outcomes

### 5. ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర

**అభ్యసన లక్ష్యాలు**

1. తెలుగువారి చరిత్రకు తెలుగు సాహిత్యచరిత్రకు ఉన్న సంబంధం తెలియజేయడం

తెలుగు సాహిత్య క్రమపరిణామాన్ని గురించిన స్థూలమైన అవగాహనను పెంపొందించడం

తెలుగులో ఉన్న రెండు సాహిత్య సంప్రదాయాలైన మౌఖిక, లిఖిత రూపాలను గుర్తింప జేయడం

2. వివిధ సాహిత్య ప్రక్రియల వికాసాన్ని అవగాహన చేయించడం

నన్నయ మహాభారత రచన, నన్నయ కవితారీతులు, నన్నయ భారతాంధ్రీకరణ విధానాన్ని తెలియ జేయడం

3. సృజనాత్మక పద్య సాహిత్యాన్ని బోధించడం ద్వారా విద్యార్థుల్లో సాహిత్యం పట్ల సంవేదనను, అభిరుచిని, విమర్శనాత్మక విశ్లేషణాశక్తిని పెంపొందింపజేయడం

4. ఆయా శాస్త్రాలో కృషిచేసే వారికి ఆ రంగంలో విషయజ్ఞానం ఎలా అవసరమో తెలుగు సాహిత్యంలో కృషి చేసే వారికి తెలుగులో పాండిత్యం అవసరం కనుక ప్రబంధ ప్రక్రియను పరిచయం చేయడం

5. దక్షిణాంధ్రయుగ వైశిష్ట్యం, రఘునాథనాయకుని సాహిత్య పోషణతో పాటు ఆ యుగ సాహిత్యాన్ని పరిచయం చేయడం ద్వారా కావ్యాల పట్ల అభిరుచిని పెంచడం

# Course outputs

1. తెలుగువారి చరిత్రకు తెలుగు సాహిత్యచరిత్రకు ఉన్న సంబంధం తెలుసుకుంటారు. తెలుగు సాహిత్య క్రమపరిణామాన్ని గురించిన స్థూలమైన అవగాహనను పొందడంతో పాటు తెలుగులో ఉన్న మౌఖిక, లిఖిత సాహిత్య రూపాలను గుర్తిస్తారు.

2. వివిధ సాహిత్య ప్రక్రియల వికాసాన్ని అవగాహన చేసుకోవడమే కాకుండా నన్నయ మహాభారత రచనా విధానం, నన్నయ కవితారీతులు, నన్నయ భారతాంధ్రీకరణ విధానాన్ని అర్థం చేసుకుంటారు.

3. తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుని సృజనాత్మక సాహిత్యాన్ని బోధించడం ద్వారా విద్యార్థులు సాహిత్యం పట్ల సంవేదనను, అభిరుచిని విమర్శనాత్మక విశ్లేషణాశక్తిని పొందుతారు.

4. ప్రబంధ ప్రక్రియా లక్షణాలను, కావ్య రచనలో అష్టాదశ వర్ణనల ప్రాముఖ్యతను, పద్య నిర్మాణం పట్ల అభిరుచిని సొంతం చేసుకుంటారు.

5. దక్షిణాంధ్రయుగ వైశిష్ట్యం, రఘునాథనాయకుని సాహిత్య పోషణతో పాటు ఆ యుగ సాహిత్యాన్ని పరిచయం చేయడం ద్వారా కావ్యాల పట్ల అభిరుచి పెరుగుతుంది.

## Sem III

## Course out comes

### 6. ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర

**అభ్యసన లక్ష్యాలు**

1. ఆంగ్లభాషా ప్రభావం వల్ల వచ్చిన పరిణామాల ఫలితంగా ఏర్పడిన ఆధునిక తెలుగు సాహిత్య స్వరూప స్వభావాలను తెలియజేయడం

ఆధునిక కవిత్వంలో ఏ విధమైన ఉద్యమాలు, వాదాలు, ధోరణులు ఎందుకు తలెత్తాయో తెలియజేయడం వల్ల సాహిత్యం పట్ల అవగాహన పెంపొందించడం

2. సామాజిక మార్పులు సాహిత్యంలో ఎలా ప్రతిబింబించాయో గ్రహింప జేయడం

భావకవితా శాఖలను అధ్యయనం చేయడం ద్వారా కవిత్వం పట్ల అవగాహన పెంపొందించడం

3. ఆధునిక సాహితీ ప్రక్రియలను అవగాహన చేసుకోవడం ద్వారా, సమాజంపై సాహిత్య ప్రభావాన్ని అర్థం చేసుకునేలా చేయడం

మార్క్సిజం కారణంగా ప్రపంచవ్యాప్తంగా వచ్చిన భావవిప్లవ అవగాహన పెంపొందించడం

4. భిన్న కవితా శాఖలను, ఒకే కాలంలో వచ్చిన భిన్న సాహిత్య వస్తు వైవిధ్యాన్ని తెలియజేయడం

5. సమకాలీన ఆధునిక కవితాధోరణుల పట్ల అవగాహన కలిగించడం

అస్తిత్వవాదాల పట్ల తమదైన వైఖరిని ఏర్పరచుకునేలా చేయడం

# Course outputs

**అభ్యసన ఫలితాలు**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ఆంగ్లభాషా ప్రభావం వల్ల వచ్చిన పరిణామాల ఫలితంగా ఏర్పడిన ఆధునిక తెలుగు సాహిత్య స్వరూప స్వభావాలను తెలుసుకుంటారు. ఆధునిక కవిత్వంలో ఏ విధమైన ఉద్యమాలు, వాదాలు, ధోరణులు ఎందుకు తలెత్తాయో తెలుసుకుంటారు.

2. భావకవితా శాఖలను అధ్యయనం చేయడం ద్వారా సామాజిక మార్పులు సాహిత్యంలో ఎలా ప్రతిబింబించాయో గ్రహిస్తారు. 3. ఆధునిక సాహితీ ప్రక్రియలను అవగాహన చేసుకోవడం ద్వారా సమాజంపై సాహిత్య ప్రభావాన్ని అర్థం చేసుకుంటారు.

మార్క్సిజం కారణంగా ప్రపంచవ్యాప్తంగా వచ్చిన భావవిప్లవాన్ని అర్థం చేసుకుంటారు.

4. భిన్న కవితా శాఖలను, ఒకే కాలంలో వచ్చిన భిన్న సాహిత్య వస్తు వైవిధ్యాన్ని అర్థం చేసుకుంటారు.

5. సమకాలీన ఆధునిక కవితాధోరణులను అవగాహన చేసుకోవడం వల్ల అస్తిత్వవాదాల పట్ల తమదైన వైఖరిని ఏర్పరచుకుంటారు.

# Special Telugu Semester IV

# Course outcomes

### 8. ఆధునిక కావ్యం

**అభ్యసన లక్ష్యాలు**

1. అభ్యుదయ కవిత్వ నాయకునిగా శ్రీశ్రీ గురించి తెలియజేయడం

2. అభ్యుదయ కవిత్వం పట్ల అవగాహన పెంపొందింప జేయడం

3. ఈ పాఠ్యాంశం ద్వారా మహాప్రస్థాన కావ్య వైశిష్ట్యాన్ని గ్రహింప జేయడం

4. మహాప్రస్థానంలోని మార్క్సిజమ్ ప్రభావాన్ని గుర్తింప జేయడం

5. ఈ ఖండికల ద్వారా శ్రీశ్రీ భావజాలాన్ని, అభ్యుదయ కవితా ధోరణిని పరిచయం చేయడం

# Course outputs

**అభ్యసన ఫలితాలు**

1. అభ్యుదయ కవిత్వ ఉద్యమ నాయకునిగా శ్రీశ్రీ ఎందుకు గుర్తించబడ్డాడో తెలుసుకోగలరు.

2. తెలుగు సాహిత్యంలో అభ్యుదయ సాహిత్య ప్రత్యేకతను తెలుసుకుంటారు.

3. ఈ కవితా ఖండికల ద్వారా అభ్యుదయ కవిత్వ తాత్త్విక భూమికను, మార్క్సిజమ్ ప్రభావాన్ని అర్థం చేసుకుంటారు.

4. మహాప్రస్థానంలోని సామాజిక తాత్త్విక దృష్టిని గమనించగలరు.

5. అభ్యుదయ కవిత్వ అభ్యాసం వల్ల కవితా నిర్మాణ శక్తి పెంపొందుతుంది.

# Special Telugu Semester V

# Course outcomes

### 9. ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శ

**అభ్యసన లక్ష్యాలు**

1. కవి, కావ్యం,నిర్వచనాలు, ప్రాముఖ్యం, కావ్య హేతువులు, కావ్య ప్రయోజనాలను పరిచయం చేయడం

2. అలంకార శాస్త్ర పరిచయం, సిద్ధాంతాలు, ప్రసిద్ధ ఆలంకారికుల గురించి తెలియ జేయడం

3. అలంకార శాస్త్ర సిద్ధాంతాలైన రసము, ధ్వనిని స్థూలంగా పరిచయం చేయడం

4. తెలుగు సాహిత్య విమర్శ పుట్టుక, వికాసం, విమర్శకుల లక్షణాలు, రకాలు, విమర్శ మౌలిక లక్షణాలను తెలియజేయడం

5. ప్రాచీన తెలుగు సాహిత్యంలో విమర్శనాంశాలను అవగతం చేయడం

# Course outputs

**అభ్యసన ఫలితాలు**

1. కవి, కావ్యం, కావ్య హేతువులు, కావ్య ప్రయోజనాలపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుంది.

2. సాహిత్య విమర్శలో అలంకార శాస్త్ర ప్రాముఖ్యతను గుర్తిస్తారు.

3. అలంకార శాస్త్ర సిద్ధాంతాల పరిచయం కావ్యాన్ని సరిగ్గా అంచనా వేయడానికి తోడ్పడుతుంది.

4. తెలుగు సాహిత్య విమర్శ పుట్టుక, వికాసాల అభ్యసనం సాహిత్యాన్ని సరిగ్గా గ్రహించేలా చేయడంతో పాటు సాహిత్యాన్ని విద్యార్థులకు సన్నిహితం చేస్తుంది.

5. ప్రాచీన విమర్శనాంశాల అధ్యయనం నేటి సాహిత్య విమర్శకు తద్వారా విమర్శకు దిశా నిర్దేశం చేయగలదు.

# Special Telugu Semester V

# Course outcomes

**10. తెలుగు నాటకం**

**అభ్యసన లక్ష్యాలు**

1. తెలుగు నాటక సాహిత్య వైశిష్ట్యాన్ని తెలియ జేయడం

2. జానపద సాహిత్యంలో వీర గాథల ప్రాముఖ్యతను గ్రహింప జేయడం

3. సత్యహరిశ్చంద్ర నాటకం ద్వారా పౌరాణిక నాటక సాహిత్య ప్రత్యేకతలను గమనింప జేయడం

4. ప్రతాపరుద్రీయ నాటకం ద్వారా చరిత్ర, సంస్కృతుల ప్రాధాన్యాన్ని గుర్తించేలా చేయడం

5. సామాజిక సమస్యలను ప్రతిబింబించడానికి సాంఘిక నాటకం ఒక బలమైన ప్రక్రియని తెలియ జేయడం

# Course outputs

**అభ్యసన ఫలితాలు**

1. నాటక సాహిత్య ప్రాధాన్యతను అర్థం చేసుకోవడంతో పాటు ప్రముఖ నాటక కర్తల గురించి తెలుసుకుంటారు.

2. వీరగాథల పరిచయం ద్వారా స్థానిక వీరుల త్యాగాలను గుర్తిస్తారు.

3. ఈ పాఠ్యాంశం ద్వారా సత్య వైశిష్ట్యాన్ని కూడా గమనించగలరు.

4. చరిత్రను నాటకంగా ఎలా మలచాలో తెలుసుకుంటారు.

5. సమాజంలోని సమస్యలను అవగాహన చేసుకుంటారు. సమాజ లోపాల పూరణకు నాటకం దోహదపడే విధానాన్ని తెలుసుకుంటారు.

# Special Telugu Semester VI

# Course outcomes

**11. తెలుగులో బాల సాహిత్యం**

**అధ్యయన లక్ష్యాలు**

1. తెలుగులో బాల సాహిత్యం గురించి, బాల సాహితీవేత్తల గురించి పరిచయం చేయడం
2. పాట ప్రత్యేకతను, ప్రక్రియా విశిష్టతను గుర్తింప జేయడం
3. బాలల కథల ప్రక్రియా వైవిధ్యాన్ని, ప్రాధాన్యతని తెలియ జేయడం
4. బాలల సాహిత్యంలో నవల పోషించిన పాత్ర గురించి అర్థం చేసుకునేలా చేయడం
5. తెలుగులో శతక సాహిత్య ప్రాధాన్యతను గురించి, తెలుగు బాల శతక వైశిష్ట్యాన్ని గురించి అవగాహన పెంచడం

# Course outputs

**అధ్యయన ఫలితాలు**

1. బాలసాహిత్యం గురించి బాల సాహితీవేత్తల గురించి తెలుసుకోగలరు.
2. తెలుగులో ప్రసిద్ధ బాలగేయాలను తెలుసుకొని నేర్చుకోగలరు.
3. బాల కథా సాహిత్యాన్ని అవగాహన చేసుకోగలరు.
4. బుడుగు పాత్ర పరిచయం ద్వారా విశిష్ట బాల పాత్రలతో రచనలు చేసే సామర్థ్యం పెంపొందుతుంది.
5. శతక లక్షణాలను నేర్చుకోవడం ద్వారా శతక రచనా నైపుణ్యాన్ని పొందగలరు.

Course outcomes

**12. తెలుగు రచనా రీతులు**

**అభ్యసన లక్ష్యాలు**

1. వివిధ రంగాలలోని తెలుగు రచనారీతులపై ప్రాథమిక అవగాహన కల్పించడం

2. ముద్రణా మాధ్యమరంగంలోని రచనారీతులను తెలియ జేయడం

ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలలోని రచనావిధానాలను పరిచయం చేయడం

3. భాషలోని అర్థపరిణామం, అన్యదేశ్యాలపై అవగాహన పెంచడం

4. మాండలిక విజ్ఞానం గురించిన అవగాహన పెంపొందించడం

5. సృజనరంగంలోని ప్రధాన ప్రక్రియల, రచనావిధానాలను తెలియ జేయడం

# Course outputs

2. ముద్రణా మాధ్యమరంగంలోని రచనారీతులను తెలుసుకుంటారు. ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలలోని

రచనావిధానాలను అవగాహన చేసుకుంటారు.

3. భాషలోని అర్థపరిణామం, అన్యదేశ్యాలపై అవగాహన పెరుగుతుంది.

4. మాండలిక విజ్ఞానం గురించిన అవగాహన పెంపొందుతుంది.

5. సృజనరంగంలోని ప్రధాన ప్రక్రియల రచనావిధానాలను తెలుసుకుంటారు.

# Special Telugu Semester VII

# Course outcomes

### 13. జానపద కళలు

**అభ్యసన లక్ష్యాలు**

1. జానపదవిజ్ఞానం పట్ల ప్రాథమిక అవగాహన కల్పించడం

2. జానపద సాహిత్యాన్ని, దాని ప్రాధాన్యాన్ని, విశిష్టతను తెలియ జేయడం

3. జానపద భాష, సంస్కృతుల వైవిధ్యాన్ని గూర్చి అవగాహన పెంచడం

4. జానపద ప్రదర్శనాకళలైన యక్షగానం, బుర్రకథ, తోలుబొమ్మలాటలు, బుర్రకథ, హరికథ, ఒగ్గుకథ, మొదలైన ప్రక్రియలను గూర్చి అవగాహన కలగజేయడం

5. మన గ్రామాల జాతీయ సంపదగా జానపదగేయాలను గుర్తించేలా చేయడం

జానపద గేయాల రచనా విధానాన్ని తెలుసుకునేలా చేయడం

జానపద గేయాలను పాడే విధానాన్ని గమనించేలా చేయడం

# Course outputs

**అభ్యసన ఫలితాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. విద్యార్థులకు జానపదవిజ్ఞానం పట్ల ప్రాథమిక అవగాహన కలుగుతుంది.

2. జానపద సాహిత్యాన్ని, దాని ప్రాధాన్యాన్ని, విశిష్టతను తెలుసుకుంటారు.

3. జానపద భాషాసంస్కృతుల వైవిధ్యాన్ని గూర్చి అవగాహన కలుగుతుంది.

4. జానపద ప్రదర్శనాకళలైన హరికథ, బుర్రకథ మొదలైన ప్రక్రియలను గూర్చిన అవగాహన ఏర్పడుతుంది.

5. మన గ్రామాల జాతీయ సంపదగా జానపదగేయాలను గుర్తిస్తూ, వాటిని రాసే విధానాన్ని, పాడే విధానాన్ని నేర్చుకుంటారు.

## Special Telugu Semester VII

## Course outcomes

### 14. A. మాధ్యమాలకు రచన

**<u>అభ్యసన లక్ష్యాలు</u>**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. మాధ్యమాల్లోని విస్తృతి, ప్రయోజనాలపై అవగాహన పెంచడం
2. పత్రికా సంపాదకులుగా వివిధ రకాల రచనాంశాల్లో రాణించేలా చేయడం
3. ముద్రణ, ప్రసారమాధ్యమ రంగాల్లోని అవకాశాలను, ప్రాధాన్యాన్ని గమనింప జేయడం
4. ప్రసార మాధ్యమాల్లోని రచనల తీరుతెన్నులను గుర్తింప జేయడం
5. ప్రసారమాధ్యమాలకు రచనలు చేసే నైపుణ్యాన్ని సంపాదించేలా చేయడం

# Course outputs

3. సంబంధిత రంగంలో నిపుణలను రప్పించి, వారిచేత శిక్షణ ఇప్పించడం / అతిథి ఉపన్యాసాలు ఏర్పాటు చేయడం
4. సెమినార్లు, అసైన్మెంట్లు, బృందచర్చల నిర్వహణ
5. ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి కలిగిన వారిని గుర్తించి వారిచేత కార్యక్రమాలను నిర్వహించడం

**<u>అభ్యసన ఫలితాలు</u>**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. మాధ్యమాల్లోని విస్తృతి, ప్రయోజనాలపై అవగాహన పొందుతారు.
2. పత్రికా సంపాదకులుగా వివిధ రకాల రచనాంశాల్లో రాణించగలరు.

**Course outcomes**

## 14. B. అనువాద రచన

**అభ్యసన లక్ష్యాలు**

1. భాషాతత్వాన్ని, ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ, అనువాద అవసరాన్ని తెలియ జేయడం

2. అనువాదకుని లక్షణాలను గూర్చి అవగాహన కలగజేయడం

3. అనువాదరంగంలో నైపుణ్యాన్ని పెంపొందించడం

4. భాషాసామర్థ్యాన్ని పెంపొందించుకునే మార్గాలను తెలియజేయడం

5. అనువాదవృత్తిలో స్థిరపడడానికి అవసరమయ్యే నైపుణ్యాలను, సృజన, ప్రసారమాధ్యమరంగాల్లో ఉపాధి అవకాశాలను గురించి అవగాహన ఏర్పరచడం

Course outputs

**అభ్యసన ఫలితాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. భాషాతత్వాన్ని, ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ అనువాద అవసరాన్ని తెలుసుకుంటారు.

2. అనువాదకుని లక్షణాలను గూర్చి అవగాహన పెంపొందుతుంది.

3. అనువాదరంగంలో నైపుణ్యాన్ని సంపాదించగలరు.

4. భాషాసామర్థ్యాన్ని పెంపొందించుకునే మార్గాలను తెలుసుకుంటారు.

5. అనువాదవృత్తిలో స్థిరపడడానికి అవసరమయ్యే నైపుణ్యాలు పెంపొందుతాయి.

6. సృజన, ప్రసారమాధ్యమరంగాల్లో ఉపాధి అవకాశాలను గురించి తెలుసుకొని వాటిని అందిపుచ్చుకుంటారు.

**Special Telugu Semester VIII**

**Course outcomes**

## 15.A. తెలుగు బోధనా పద్ధతులు

**అభ్యసన లక్ష్యాలు**

1. భాషానైపుణ్యాలను గూర్చి తెలుసుకోవడం ద్వారా భాషాభివృద్ధి

2. మాతృభాషాబోధన ప్రాధాన్యాన్ని తెలియ జేయడం

3. తెలుగు సాహిత్య బోధనా పద్ధతులైన పద్య, గద్య - వ్యాకరణాది బోధనల ద్వారా భాషోపాధ్యాయులుగా రాణించేలా చేయడం

4. పాఠశాల, కళాశాల స్థాయిల్లో ప్రథమభాషగా, ద్వితీయభాషగా తెలుగు బోధనాప్రాధాన్యాన్ని తెలియ జేయడం

5. సాహిత్య ప్రక్రియల బోధనాపద్ధతులను తెలియ జేయడం ద్వారా భాషాసాహిత్యాల పట్ల అభిరుచిని పెంపొందించడం

# Course outputs

4. బృందచర్చల ద్వారా వ్యాకరణరీతులపై ఆసక్తిని పెంపొందించడం

5. వివిధ రకాల పాఠ్య ప్రణాళికలు తయారు చేయించడం

**బోధనా ఫలితాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. భాషానైపుణ్యాలను గూర్చి తెలుసుకోవడం ద్వారా భాషాభివృద్ధి

2. మాతృభాషాబోధన ప్రాధాన్యాన్ని తెలుసుకోవడం

3. తెలుగు సాహిత్య బోధనా పద్ధతులైన పద్య గద్య - వ్యాకరణాది బోధనల ద్వారా భాషోపాధ్యాయులుగా రాణించగలగడం.

# course outcomes

**15.B. వాచికాభివృద్ధి**

**అభ్యసన లక్ష్యాలు**

1. భాషానైపుణ్యాల్లో భాషణానికి (వాచికానికి) ఉండే ప్రాధాన్యాన్ని తెలియ పరచడం

2. భాషా వినియోగ నైపుణ్యరంగాలను గుర్తించడం ద్వారా వాచిక ప్రాధాన్యాన్ని తెలుసుకునేలా చేయడం

3. వాచికాభివృద్ధి ప్రక్రియలను గుర్తింపజేయడం ద్వారా వాచికాభివృద్ధి నైపుణ్యాలను పెంపొందింపజేయడం

4. మాధ్యమాల్లో వాచికాభివృద్ధి నైపుణ్యాన్ని మెరుగు పరచడం

5. ప్రాచీన, ఆధునిక కావ్యపఠనం ద్వారా సాహిత్యాభిరుచిని పెంచుతూ వాచికాభివృద్ధి నైపుణ్యాలను అందుకునేలా చేయడం

# Course outputs

3. క్షేత్ర పరిశీలనా నివేదిక (Fieldwork Report) నమూనా:- ఎంపిక చేసుకున్న అంశం శీర్షిక, విద్యార్థి పేరు/తరగతి/క్రమ సంఖ్య తదితర వివరాలు, క్షేత్రపరిశీలనా లక్ష్యాలు, విషయ ప్రణాళిక, విషయ వివరణ, పరిశీలనా ఫలితాలు.

4. అసైన్మెంట్లు, సెమినార్ల నిర్వహణ

5. బృంద చర్చల ద్వారా వ్యాకరణరీతులపై ఆసక్తిని పెంపొందించడం

**బోధనా ఫలితాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. భాషానైపుణ్యాల్లో భాషణానికి (వాచికానికి) ఉండే ప్రాధాన్యాన్ని తెలుసుకుంటారు.

2. భాషా వినియోగ నైపుణ్యరంగాలను గుర్తించడం ద్వారా వాచిక ప్రాధాన్యాన్ని అర్థం చేసుకుంటారు.

# Government Degree College

Paderu, Visakhapatnam -District,AP.

Affliated to Andhra University

(Upgraded to Model Degree College under RUSA 2.0

Est:1985 NAAC " C "Grade phone no: 08935 250013 Email.ID :Paderu.jkc@gmail.com.


## Department of Telugu

## General Telugu Course out comes

- **అభ్యసన లక్ష్యాలు**

యూనిట్ల సంఖ్య 5

పీరియడ్ల సంఖ్య: 60

1. తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తించడం

ఆదికవి నన్నయ కాలంనాటి భాషా, సంస్కృతులను పరిచయం చేయడం

2. జాషువా కాలంనాటి మతపరిస్థితులు, గబ్బిలం కావ్య విశేషాలు తెలియజేయడం ద్వారా సమాజం పట్ల అవగాహన పెంపొందింపజేయడం

3. సంపన్న కుటుంబాలలోని పరిస్థితులు, ప్రేమ, పరువు వంటివి మనిషిని ఎలా నడిపిస్తాయో అవగాహన కల్పించడం

4. జమీందారీ వ్యవస్థ ఎలా బీటలు వారుతుందో, మన సమాజంలో పెట్టుబడిదారీ బీజాలు ఎలా నాటుకున్నాయో అర్థం చేసుకోవడంతో పాటు మన పల్లెటూళ్లు, మానవ సంబంధాలు, ఆస్తి అంతస్తులు వికృత రూపంలో ఎలా సాక్షాత్కరిస్తాయో తెలియజేయడం

5. జీవిత చరిత్ర ప్రక్రియను, దాని విశిష్టతను పరిచయం చేయడం

6. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం

వ్యాకరణాంశాల ద్వారా భాషాసామర్థ్యాన్ని పెంపొందింపజేయడం

# Course outputs

సామాజిక దృష్టిత పునర్మూల్యాంకనం చేయించడం.

4. చారిత్రిక, సాంస్కృతిక అంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

5. వ్యక్తిగత/బృంద ప్రాజెక్టులు చేయించడం.

- **అభ్యసన ఫలితాలు**

ఈ కోర్సు విజయవంతంగా ముగిందాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తిస్తారు. ఆదికవి నన్నయ కాలంనాటి భాషాసంస్కృతులను, ఇతిహాసకాలం నాటి రాజనీతి విషయాలపట్ల పరిజ్ఞానాన్ని సంపాదించగలరు. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషాసామర్థ్యాన్ని, రచనలు మెళకువలను గ్రహించగలరు.

2. జాషువా కాలంనాటి మతపరిస్థితులను, గబ్బిలం కావ్య విశేషాలను గ్రహిస్తారు. తెలుగు నుడికారం, వంటివి మనిషిని ఎలా నడిపిస్తాయో అవగాహన చేసుకోవడంతో పాటు కథా రచన ఎలా చేయాలో తెలుసుకుంటారు.

4. అసమర్థుని జీవయాత్ర రచనలో అప్పటి మన పల్లెటూళ్లు, మానవ సంబంధాలు, ఆస్తి అంతస్తులు వికృత రూపంలో ఎలా సాక్షాత్కరిస్తాయో, జమీందారీ వ్యవస్థ ఎలా బీటలు వారుతుందో, మన సమాజంలో పెట్టుబడిదారీ బీజాలు ఎలా నాటుకున్నాయో విద్యార్థి తెలుసుకుంటాడు. ఒక తరం జీవితాన్ని కళ్లకు కట్టే మనోవైజ్ఞానిక నవలగా పేరు పొందిన అసమర్థుని జీవయాత్ర విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుంది.

5. వేటూరి ప్రభాకర శాస్త్రి, నిడదవోలు వేంకటరావు, మానవల్లి రామకృష్ణ కవి వంటి ప్రముఖుల జీవిత చరిత్రలను తిరుమల రామచంద్ర ఎలా రాశారో అధ్యయనం చేయడంతోపాటు జీవిత చరిత్ర ప్రక్రియను ఎలా రచించాలో తెలుసుకుంటారు.

6. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషాసామర్థ్యం

English (United States)

**Semester II**

**Course outcomes**

- <u>**అభ్యసన లక్ష్యాలు**</u>

1. తెలుగు సాహిత్య అభ్యసన నైపుణ్యాలను, సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చడం

విద్యార్థులు భాషాతత్వాన్ని, భాష యొక్క ఆవశ్యకతను, భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తింపజేయడం

మనిషి వ్యక్తిగత జీవనానికి, సామాజిక వ్యవస్థ పటిష్టతకు భాష ప్రధానమని తెలుసుకునేలా జేయడం

తెలుగుభాషలోని కీలకాంశాలైన వర్ణం, పదం, వాక్యాల ప్రాధాన్యాన్ని అవగాహన చేసుకోవడం

2. అనువాద రంగంలో నైపుణ్య సంపాదనను కలగజేయడం

3. సృజన రంగం, ప్రసార మాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా జేయడం

4. వ్యాస రచన ఎలా చేయాలో నేర్పించడం

5. సాంకేతికత రంగంలో తెలుగు ప్రాధాన్యతను గుర్తించేలా జేయడం

**Course outputs**

1. తెలుగు సాహిత్య అభ్యాసన ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను, సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చుకోగలరు. విద్యార్థులు భాషాతత్వాన్ని, భాష యొక్క ఆవశ్యకతను, భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తిస్తారు. మనిషి వ్యక్తిగత జీవనానికి, సామాజిక వ్యవస్థ పటిష్టతకు భాష ప్రధానమని తెలుసుకుంటారు. తెలుగుభాషలోని కీలకాంశాలైన వర్ణం, పదం, వాక్యాల ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ వాగ్రూప, లిఖితరూప వ్యక్తీకరణ ద్వారా భాషానైపుణ్యాలను మెరుగుపరచుకోగలరు.

2. అనువాద ఆవశ్యకతను తెలుసుకుంటారు. అనువాద రంగంలో నైపుణ్యం పెరుగుతుంది.

3. సృజన రంగం, ప్రసార మాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరు.

4. భాషానైపుణ్యాలను అలవరచుకోవడంతోపాటు వినియోగించడం నేర్చుకుంటారు. భాషణానైపుణ్యాలను సృజనాత్మక రూపంలో వ్యక్తీకరించగలరు. మంచి వ్యాస రచనా నైపుణ్యాలను పెంపొందించుకోగలరు.

5. సాంకేతికత రంగంలో తెలుగు ప్రాధాన్యత గురించి అవగాహన పొందగలరు.